
## అడల్ట్స్ ఓన్లీ!





# హోటల్లో హనీమూన్

-మువ్వా శ్రీనివాస్

*నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయు లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలిసి సొలిసి ఇల్లు చేరిన పతితలకో వన్నీటి జల్లు!*

'రేఖర్ వెడ్స్ శేఖర్'

కళ్యాణ మండపం చాలా సందడిగా వుంది. పెళ్లికి హాజరైన బంధుమిత్ర సపరివారంతో అక్కడ వాతావరణం చాలా ఉత్సాహంగా, కోలాహలంగా వుంది.

ఆ ఉత్సాహం, కోలాహలం రేఖర్ ముఖంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. కానీ శేఖర్ ముఖంలో చాయామాత్రంగా కూడా లేవు.

అందుక్కారణం...కారణంకాదు. కారణాలే వున్నాయి. ముచ్చటగా మూడు కారణాలు. అందులో మొదటిది పేరులోని పెన్నిధి. 'రేఖర్' అనే పేరు ముమ్మాటికీ మగవాళ్ల పేరుని తలపింపజేస్తుంది కాబట్టి అమ్మాయి పేరు మార్చుకుంటేనే నేనీ సంబంధం ఓకే చేస్తాను'' అన్నాడు ముందు శేఖర్.

''అయితే మేం మరో సంబంధం చూసుకుని ఓకే చేసుకుంటాంలెండి. మీకెందుకు శ్రమ'' అని రిప్లయ్ ఇచ్చిందోగానీ తన పేరు మార్చుకోవడానికి మాత్రం ససేమిరా అంగీకరించలేదామె.

అంతే! ఆ రిప్లయ్ వినడంతో శేఖర్ గుండెల్లో ఎల్టీటీయి బ్రాండ్ బాంబు పడినంత పనైంది. ఎందుకంటే అతనికి రాకరాక వచ్చిన సంబంధం ఇది.

వయస్సు ఉస్సూరుమంటూ కరిగిపోతుంటే ''ఓ మైగాడ్! నాకీ జన్మకు పెళ్లయ్యే యోగంలేదా?'' అంటూ అతను అదేపనిగా కుమిలిపోతుంటే అతని ప్రాణ స్నేహితుడు రవీంద్రనాథ్ వెన్ను తట్టాడు. ధైర్యం చెప్పాడు. ''మాంచి వేడి వేడి తాజా లేడీ సంబంధం కుదిర్చే పూచీ నాది'' అంటూ భరోసా ఇచ్చాడు.

'నాకో మొగుడు కావాలి. నాకో పెళ్లాం కావాలి' అంటూ మాట్రిమోనియల్ ప్రకటన ఇచ్చేసుకుంటూ ప్రాసీడైపోతున్న కాలంలో యాడ్‌కు వంద రూపాయలు దండగెందుకని, ''నీవు జిడ్డుగా వుండబట్టే ఇలా ముదిరిపోతున్నావు. బ్రహ్మచారి ముదిరినా లేడీస్ ఫింగర్ ముదిరినా పనికి రారోయ్. నీకు ప్రాణ స్నేహితుడినైన పాపానికి నీ పెళ్లి చేసే పోతానులేరా సౌదీ అరేబియా'' అంటూ హామీ ఇచ్చాడు రవీంద్రనాథ్.

అతనంతగా హామీ ఇవ్వడానికి కారణమేమిటంటే 'మూడుముళ్ల మ్యారేజీ లింక్స్' అని చాలా పెద్దదైన అండ్ అన్ని రకాల కులాల, వయస్సులవారి పెళ్లిళ్లు చేసే మ్యారేజ్ లింక్స్ మరెవరిదో కాదు, రవీంద్రనాథ్ వాళ్ల బాబాయిగారిదే'.

మొత్తానికి వాళ్ల బాబాయ్‌ని బ్రతిమాలి బామాలి ఎలాగైతేనేం తన ప్రాణ స్నేహితుడికి ఓ మాంచి సంబంధం చూసిపెట్టాడు రవీంద్రనాథ్.

ఆ అమ్మాయే రేఖర్. పర్సనల్‌గా మాట్లాడాలని శేఖర్ అడగలేదు. కానీ రేఖరే అడిగింది.

పర్సనల్ టాక్‌లో రేఖర్ ఏమడిగిందో దానికి శేఖర్ ఏం సమాధానం చెప్పాడో తెలీదుగానీ మొత్తానికి ఇద్దరికీ ఒకరికొకరు బాగా నచ్చారు.

తత్ఫలితమే ఎంగేజ్‌మెంట్. కాకపోతే మూఢం మూలంగా లగ్నానికి మరో మూడునెలలు ఆగాల్సిందే అని చెప్పాడు పురోహితుడు.

'వయసులో వున్న కుర్రాడు ఒంటరిగా పడుకున్నాడంటే రాత్రి తనకి తానే పెట్టుకుంటున్నట్లు చితి' అని అప్పుడప్పుడు రవీంద్రనాథ్ అంటుండేవాడు. అదే గుర్తొచ్చింది శేఖర్‌కు.

''మరిప్పుడెలా రవీంద్రా?'' అడిగాడు శేఖర్ బాధగా.


''ఇన్నాళ్లు చితి ఎలా పెట్టుకున్నావో అలాగే పెట్టుకో. అయినా నేను ఈనెలాఖరులోపే సౌదీ వెళ్లిపోతున్నాను. వెళ్లని పక్షంలో వచ్చిన జాబ్ కాన్సిల్ అయ్యే ప్రమాదం వుంది'' చెప్పాడు రవీంద్ర.

అంతే! ఆ మాట వినడంతోటే శేఖర్‌కు చాలా బాధేసింది. ''అంటే నా పెళ్లి చూడకుండానే వెళ్లిపోతావా?'' అన్నాడు.

''తోడి పెళ్లికొడుకుగా నేనెందుకురా ఎవరైనా చిన్నపిల్లల్ని కూర్చోబెట్టుకో'' అన్నాడు నవ్వుతూ రవీంద్ర.

''నో జోక్స్ ప్లీజ్. ఎలాగైనా సౌదీ ట్రిప్ పోస్ట్‌పోన్ చేసుకోరా. నువ్వు లేకపోతే ఎలారా?'' అంటూ రిక్వెస్ట్ చేయసాగాడు శేఖర్.

''కుదర్దుగాక కుదర్దు'' అని తేల్చి చెప్పేసాడు రవీంద్రనాథ్.




లాభంలేదని పురోహితుడ్ని కలిసాడు ''ఈ నెలాఖరులోపే ఏదైనా ముహూర్తం వుంటే చూడండీ'' అంటూ!

దానికి బదులుగా ఆ పురోహితుడు ''ఉండటానికేం ఉంది. కానీ ఆ ముహూర్తంలో కనుక మీ పెళ్లయితే పెళ్లయిన పదోరోజే అమ్మాయి మరో కేరాఫ్ అడ్రస్ వెతుక్కుని వెళ్లిపోవచ్చు. లేదంటారా మీకు పదహారో రోజు పండుగ ముచ్చట తీరకుండానే ఈ భూమ్మీద రైస్ మిగలకపోవచ్చు. మీ ఇష్టం. ఆ ముహూర్తమే ఓకే చేయమంటే చేసేస్తాను'' అన్నాడు.

దాంతో మౌత్ క్లోజ్ చేసుకుని వెనక్కొచ్చేసాడు శేఖర్. మిత్రుడి బాధ చూడలేక చెప్పాడు రవీంద్రనాథ్. ''సరేలేరా! అంతగా అడుగుతున్నావు కాబట్టి ఏమాత్రం వీలున్నా అక్కడ్నుంచి వెళ్లడానికి ప్రయత్నం చేస్తాన్లే''

అందుకే పెళ్లికి ముందు కార్డులు ప్రింటయి రాగానే మొదటి కార్డు రవీంద్రనాథ్‌కే ఎయిర్‌మెయిల్లో పంపిస్తూ ప్రత్యేకంగా లెటర్ కూడా రాసాడు.

కానీ రవీంద్రనాథ్ పెళ్లికి రాలేదు. దాంతో శేఖర్ మనసు చాలా వెలితిగా వుంది.

ఇక మూడో కారణం హోటల్లో హనీమూన్! పెళ్లయిన తరువాత హోటల్లో హనీమూన్ చేసుకోవాలని చిన్నప్పట్నుంచీ తాను ఎన్నో కలలు కన్నాడు. చిన్నప్పట్నుంచే మరి. ఎంతైనా అతనిమీద సినిమాల ప్రభావం మెండుకదా! ఇక ఇప్పుడు ఈ కాలం పిల్లల విషయానికొస్తే ఎలిమెంటరీ స్కూల్ నుంచే ఇటువంటి కలలు కన్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఎందుకంటే కేబుల్ టీవీ పుణ్యమూ, అందులో ప్రసారం చేసే మిడ్నైట్ మసాలాల పుణ్యమూనూ.

హోటల్లో హనీమూన్ ఖర్చుకు వాళ్ల మామగారు అదే రేఖర్ వాళ్ల నాన్న ససేమిరా ఒప్పుకోలేదు. కారణం డబ్బు ద్గగర ఆయన అల్లుడ్ని మించిన జిడ్డు. దాంతో శేఖర్ అలా స్కాముల్లో చిక్కుకున్న నాయకుడిలా విచార వదనమేసుకుని కూర్చున్నాడు.

పెళ్లి బాగానే గ్రాండ్‌గా జరిగింది. బఫేకు పిలిచినవాళ్లు పిలవనివాళ్లు చాలామంది హాజరయ్యారు. దాని మూలంగానే కాబోలు ఆ కళ్యాణ మండపం పక్కనే వున్న అంటిమేసల్లో గిరాకీ అసలు లేకుండా పోయింది.

మూడుముళ్లు పడిన మూడురోజులకు శోభనానికి కూడా ముహూర్తం నిర్ణయించారు. శేఖర్ మాత్రం అలిగి మూడ్ లేదన్నాడు. అంతే! అతని సమాధానానికి రేఖర్ గుండెల్లో భూకంపమే వచ్చింది.

ఇక లాభం లేదని తాను దాచి పెట్టుకున్న డబ్బులూ ఫ్లస్ తనకు క్యాష్ రూపంలో వచ్చిన గిఫ్టు తాలూకు డబ్బు మొత్తం కూడదీసి శేఖర్‌కి ఇచ్చింది.

దాంతో ఎగిరి గంతేసాడు శేఖర్.

''చాల్లెండి. ఇంకెప్పుడూ అలా గెంతకండి. కొంప మునిగి కాలు జారి కిందపడితే వెన్నెముక విరిగితే నాకెంత ప్రమాదమో ఆలోచించారా?'' అంది రేఖర్.

''అయినా నా వెన్నెముక విరిగితే నీకు ప్రమాదమెలా అవుతుంది?'' అడిగాడు అర్థంకాక.

''అది తరువాత ఎపిసోడ్‌లో చూద్దాంలెండి. ముందు ఈ రాత్రి ఎపిసోడ్ సంగతి చూడండి. మీరు కలలు కన్నట్టే మీ ఇష్టమైన హోటల్లో హనీమూన్ సూట్ బుక్‌చేసి రండి. అట్టే టైమ్‌లేదు'' అని ప్రోత్సహించింది.

వెంటనే శేఖర్ వెళ్లి ఓ త్రిబుల్ స్టార్ హోటల్లో సూట్ బుక్‌చేసి ఎరేంజ్‌మెంట్స్ ఎంతో రిచ్‌గా లవ్లీగా చేయాలని చెప్పొచ్చాడు.

ఆ సాయంత్రానికే ఆ హోటల్‌వాళ్లు ఎరేంజ్ చేసిన కారొచ్చి ఇంటిముందు ఆగింది. శేఖర్ అండ్ రేఖర్ ఆ కార్లో ఆ హోటల్‌కు చేరుకుని సినిమా సెట్టింగ్‌ను మైమరపించేట్లు అలంకరించిన హనీమూన్ సూట్‌ని చూసి ఎంతగానో ఆనందించారు.

ఆ తరువాత ఆ హనీమూన్ సూట్లో రాత్రంతా ఎంతగానో ఆనందించారు.

★★★

శేఖర్, రేఖర్‌ల వైవాహిక జీవితం ఎంతో ఆనందంగా సాగిపోతోంది.

ఉన్నట్టుండి ఓ ఐదారునెలల తరువాత శేఖర్‌కు తన ప్రాణమిత్రుడు రవీంద్రనాథ్ ద్గగర్నుంచి లెటరొచ్చింది. ఎంతో సంతోషంగా ఆ లెటర్ చించి చదవసాగాడు.

''డియర్ శేఖర్!

నేను పంపిన మ్యారేజ్ గ్రీటింగ్స్ అందుంటాయని తలుస్తాను. నీ పెళ్లికి రాలేదని నిష్ఠూరాలతో రాసిన ఉత్తరం అందింది. టెరిబ్లీ సారీరా! ఏమైతేనేం నీ పెళ్లి చూడలేకపోయినా నీ శోభనమైనా చూసాను కళ్లారా. అన్నట్లు ఇక్కడ ప్రస్తుతం దొరుకుతున్న బిఎఫ్ క్యాసెట్లలో నీ హోటల్ హనీమూన్ క్యాసెట్‌కు పిచ్చి డిమాండ్ వుందిరా బాబూ!''

అంతే!

ఇకపై ఆ ఉత్తరం చదవలేకపోయాడు శేఖర్.

కొన్ని హోటల్స్‌లో హనీమూన్ చేసుకోకూడదురా అన్న కొందరు ఫ్రెండ్స్ మాటల్లోని ఆంతర్యం అప్పుడుగానీ బోధపడలేదు శేఖర్‌కు.

★

## A జోక్స్

**ఆకర్షణ**

''అమ్మాయీ పెళ్లి వారొస్తున్నారు చీర కట్టుకుని రమ్మంటే స్విమ్మింగ్ డ్రెస్‌తో వచ్చావేంటి?''

''పెళ్లి కొడుకుని ఆకర్షించటానికి'' సిగ్గుపడుతూ చెప్పింది అమ్మాయి.

-మునార్ (ర్యాలి)

**గొప్ప**

ముగ్గురు అమాయకులు తమతమ గొప్పలు చెప్పుకుంటూ మాట్లాడుకుంటున్నారు.

''పెళ్లయిన ఆర్నెల్లకే మా ఆవిడ నెల తప్పింది'' అన్నాడు మొదటివాడు.

''అదేం గొప్ప? పెళ్లయిన మూడు నెల్లకే మా ఆవిడ నెల తప్పింది'' అన్నాడు రెండోవాడు.

''మీది ఓ గొప్పేనా? మా ఆవిడ పెళ్లికి ఆర్నెల్ల ముందే నెల తప్పిందట'' మరింత గొప్పగా చెప్పాడు మూడో వాడు.

-తిరుమలరాజు రఘువర్మ (దేవుపల్లి)